విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 5, ఏప్రిల్ 2025

అకాల వర్షానికి నేలరాలిన పంటలు..

విశాలాంధ్ర శింగనమల : గురువారం కురిసిన గాలి వాన బీభత్సానికి మండల పరిధిలోని చిన్న జలాలపురం గ్రామానికి చెందిన రైతు ఎన్వి నారాయణ తోటలో దాదాపు రెండు టన్నులకు పైగా మామిడికాయలు నేలరాలాయి. అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని, లేనిపక్షంలో మరణమే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశారు, అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి కుప్పలు పోశామని, నోటికాటికి వచ్చిన పంట నేలపాలైందని రైతులు లబోదిబో అంటున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు,

దెబ్బతిన్న పంటల పరిశీలన

విశాలాంధ్ర, శింగనమల : మండల వ్యాప్తంగానిన్న కురిసిన అకాల వర్షానికి దెబ్బతిన్న పంటపొలాలను మండల తహసీల్దార్ బ్రహ్మయ్య,మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్,రీసర్వే తహసీల్దార్లు జూలాకాలువ, కొరివిపల్లి కలుమడి, తదితర గ్రామాలలో పర్యటించి పరిశీలించారు, దాదాపుగా120 ఎకరాల వరి పంట నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా నష్టం వాటిలినట్లు అంచనా నివేదికను తయారుచేసి జిల్లా అధికారులకు నివేదికను పంపించామన్నారు, జూలకాలువ, కొరివి పల్లి, కల్లుమడి తదితర వరి పంట నెలకొరిగినట్లు, అధికారులు ధృవీకరించారు, అకాల వర్షాల వల్ల నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామన్నారు,

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర, శింగనమల : మండలకేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో శుక్రవారం ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నప్ప యాదవ్ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వరి, కాయగూరలు మొక్కజొన్న, అరటి, మామిడి, తో పాటు పండ్ల తోటలు నిన్న కురిసిన భారీ వర్షం వల్ల దెబ్బతిన్నాయని, శింగనమల, కొరివిపల్లి, కల్లుమడి ,గ్రామాలలో వరి పంట పాల దశలో ఉన్నదని, ఈ పంట పూర్తిగానేలమట్టమై రైతులకు తీవ్ర నష్టం కలిగించిందన్నారు. రైతులను ఆదుకోవాలని తహశీల్దార్, వ్యవసాయ అధికారి దృష్టికి తెచ్చామని, వారుతక్షణమే స్పందించి నష్టపోయిన పంట పోలాలను పరిశీలించి నివేదికలు తయారుచేసి పై ఆధికారులకు పంపిస్తామని హమీ ఇచ్చారన్నారు. నష్టపోయిన వాణిజ్య పంటలకు ఎకరాకు రూ.50 వేలు పండ్లతోటలకు ఎకరాకు రూ.లక్ష నష్టపరిహారం అందించాలని, డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మధు యాదవ్, చేనేత కార్మిక సంఘం మండల కార్యదర్శి మధు, సిపిఐ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఓబుళపతి, నాగప్ప ,సంజీవరాయుడు పెద్దన్న,తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం అండగా నిలవాలి

విశాలాంధ్ర బ్యూరో,అనంతపురం: గురువారం రాత్రి ఈదురు గాలు భారీ వర్షానికి జిల్లా వ్యాప్తంగా పండ్ల తోటల రైతులు, వరి,కాయగూరలు మొక్కజొన్న తదితర పండ్ల తోటల రైతులు తీవ్రంగా నష్ట పోయారని తక్షణమే ప్రభుత్వం రంగంలోకి దిగి క్షేత్ర స్థాయిలోకి వెళ్లి రైతులకు జరిగిన నష్టాన్ని అంచనా వేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గురువారం కురిసిన భారీ వర్షం కారణంగా చేతికి వచ్చిన పంటలు నేలపాలౌవడం జరిగిందని పలు చోట్ల వర్షపు నీటిలో పంటలు కొట్టుకొని పోయాయని లక్షలాది రూపాయల పంటలను రైతు నష్టం జరిగిందన్నారు. జిల్లావ్యాప్తంగా చాలాప్రాంతాలలో కీలకదశలో అరటీ,మామిడి తదితర పంటలు కాయలు నేల కొరిగాయని ఉద్యాన శాఖ వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు అగ్రికల్చరల్ అధికారులు తక్షణమే స్పందించి నష్టపోయిన పంటపోలాలను పరిశీలించి నష్టపోయిన రైతులను గుర్తించి నివేదికలు తయారుచేసి ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. వాణిజ్య పంటలకు ఎకరాకు రూ. 50 వేలు, పండ్లతోటలకు ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరిహారం అందించాలని అకాల వర్షము, వడగండ్లవర్షమును దృష్టిలో పెట్టుకుని ఈ నష్టాన్ని ప్రత్యేక విపత్తుగా భావించి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

వక్ఫ్ బిల్లును తక్షణమే వెనక్కు తీసుకోవాలి

విశాలాంధ్ర, గుంతకల్ :. రాజ్యాంగానికి వ్యతిరేకంగా చట్టసభలో అమలు చేసిన వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా శుక్రవారం గుంతకల్లులో ముస్లిం మైనారిటీల అధ్వర్యంలో నిరసన చేపట్టారు. పాత బస్టాండు నుండి ర్యాలి నిర్వహించి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ముస్లిం మైనారిటీ నాయకులు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో మహా కూటమి ఏర్పడిన ప్పటి నుండి ముస్లిం మైనారిటీల పైన దాడులు, ముస్లిం మైనారిటీల హక్కులను కాల రాయటం కులాల, మతాలు మధ్య చిచ్చు పెట్టడం పనిగా పెట్టుకుందన్నారు. ఈ దేశంలో ఉన్న 20 కోట్ల పైగ ఉన్న ముస్లింలు వాక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తున్నా వారి మనోభావాలను దెబ్బ తిసే విధంగా బిల్లు అమలు చేయడం సిగ్గు చేటు అన్నారు. సవరణ బిల్లు ద్వారా ముస్లింలకు మేలు జరుగుతుందని దార మాటలు చెప్పే నాయకులు ఈ దేశంలో ఉన్న ముస్లింల సంబంధించిన వాక్ఫ్ బోర్డులో హక్కులలో వేరే మతాల వారి ప్రమేయం కల్పించడం ఏమిటన్నారు. దర్గా,మజీద్, ఖబారస్తాన్ ఆస్తులను కబ్జా చేసి అంబానీ, అధాని వంటి బడ కర్పోరేట్ కంపెనీలకు కట్టబెడతారని అనుమానం వ్యక్తం చేశారు. ముస్లింలు చిన్న చితకా పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఎందుకు మీకు ఇంత కడుపు మంట అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రంజాన్ పండుగ ఇఫ్తార్ లో పాల్గొని ముస్లింలకు అండగా ఉంటాము వాక్ఫ్ బిల్లును అడ్డుకుంటామమని చెప్పి నేడు బిల్లుకు మద్దతులో ప్రధాన పాత్ర పోషించారని మండి పడ్డారు. జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన కళ్యాణ్ అయితే నేరుగా బిల్లుకు మద్దతు తెలపడం చేస్తుంటే టీడీపీ, జనసేన పార్టీలు పూర్తిగా ముస్లిం వ్యతిరేకులు అని స్పష్టంగా అర్థం అయిందన్నారు. ముస్లింల ఓట్లుతో గెలిచి వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతు ఇచ్చిన చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నితీష్ కుమార్ లాంటి ముస్లిం ద్రోహులను ఈ దేశంలో ఉన్న 20 కోట్ల మంది ముస్లింలు క్షమించరన్నారు. రాబోయే రోజుల్లో పేద్ద ఏత్తున ఉద్యమాలు చేస్తామని.. బిల్లుకు మద్దతు ఇచ్చిన వారికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు మౌల, రేహమన్, ఖాలిల్,దాదా, అబ్దుల్ భాసిద్, సాద్దం, రఫి,నూర్, దౌలా, షైయిన్ మాబు,నూర్ నీజామి,చంద్,సాదిక్ తదితర ముస్లిం మైనారిటీ పెద్దలు,యువకులు పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణలపై నిరసన

విశాలాంధ్ర-యాడికి మండల కేంద్రంలో శుక్రవారం లౌకిక విలువలను హరిస్తున్న వక్ఫ్ సవరణలకు వ్యతిరేకంగా సిపిఐ మండల కార్యదర్శి బషీర్ అహ్మద్, సిపిఎం నాయకులు మోహన శ్రీనివాసులు కరపత్రాలు పంచుతూ నిరసన తెలిపారు. హిందూత్వ మతోన్మాద ఎజెండా అమలులో భాగంగా బిజెపి కేంద్ర ప్రభుత్వం ముస్లిం ప్రజలపై విద్వేషాన్ని చిమ్ముతూ అనేక దాడులు చేస్తున్నదని.. లవ్ జిహాద్, ఘర్వాపసీ, కామన్ సివిల్ కోడ్, మసీదుల విధ్వంసం, మూక హత్యలతో హిందుత్వ శక్తులు తలపడుతున్నాయి. ఇప్పుడు సరికొత్తగా వక్ఫ్ సవరణ చట్టం ద్వారా ముస్లింలు ధార్మిక, సామాజిక, సాంస్కృతిక సంస్థలపై దాడి తలపెట్టిందని మండిపడ్డారు.

ఈ బిల్లును లౌకిక పార్టీలుగా చెప్పుకునే టిడిపి, జనసేనతో సహా మరికొన్ని పార్టీలు తమ స్వార్థ ప్రయోజనాలకై బలపరచడంతో నిన్న ఈ బిల్లు ఆమోదం పొందిందన్నారు. సిపిఎం సహా ప్రతిపక్షాలు ఈ బిల్లును పార్లమెంటులో గట్టిగా ఎదుర్కొన్నాయన్నారు. ఒకసారి వక్ఫ్ చేయబడిన ఆస్తులు శాశ్వతంగా వక్ఫ్ ఆస్తులుగా ఉంటాయని వాటి స్వభావాన్ని మార్చే అధికారం ఎవరికి లేదని సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఈ చట్టం చేయబడిందని మండిపడ్డారు.

రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా గొడసలపల్లి హనుమంతరెడ్డి

విశాలాంధ్ర, డీ.హీరేహాల్ : రాష్ట్రవ్యాప్తంగా నామినేటే పదవుల జాతర కొనసాగుతున్నది. ఈ నేపథ్యంలో శుక్రవారం రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా గొడసల పల్లి చెందిన ఉండాలా హనుమంత్ రెడ్డిని టీడీపీ అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి క్రమశిక్షణ కలిగిన నాయకుడుగా, కొనసాగుతున్నందుకు తనపై నమ్మకం ఉంచి పదవి ఎన్నికకు సహకరించిన రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజాభిప్రాయ సేకరణ

విశాలాంధ్ర-యాడికి .. కుందనకోట చింతలాయపల్లి గ్రామాల్లో పంప్డ్ పవర్ స్టోరేజ్ ప్రాజెక్టు ఏర్పాటు విషయంపై భూములు కోల్పోతున్న రైతుల సామాజిక స్థితి గతుల గురించి శుక్రవారం రెవెన్యూ అధికారులు గ్రామసభ నిర్వహించారు. ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాసులు, తహసీల్దార్ ప్రతాపరెడ్డి, ఎంపీడీవో వీరరాజు,ఏపీ జెన్కో ఈఈఅజయ్ కుమార్, డిఈ, ఆంజనేయులు, ఆర్అండ్‌బీ డిఈ, సత్యనారాయణ, డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు, ఆర్ఐ కిష్టప్ప గ్రామస్తుల సందేహాలు నివృత్తి చేశారు.

రైతు ఆత్మహత్య

విశాలాంధ్ర, బెళుగుప్ప .. గ్రామానికి చెందిన హనుమంతు రెడ్డి (44) నారాయణప్ప అను అతను తనుకున్న 6 ఎకరాలలో పంటలు సాగు చేయగా నష్టం వచ్చింది. అప్పులు 10,00,000 రూపాయలు తీర్చే మార్గం లేక మద్యానికి బానిసై మార్చి 03న పురుగులు మంది తాగాడు. అనంతపురం గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఏప్రిల్ 3న రాత్రి 11.25 గంటలకు చనిపోయాడని భార్య సువర్ణ కేసు నమోదు చేయడమైనది ఎస్ఐ శివ దర్యాప్తు చేస్తామని తెలిపారు.

8న హార్టికల్చర్ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

హాజరుకానున్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి కేశవ్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ

విశాలాంధ్ర గార్లదిన్నె : అఖిల భారత కిసాన్ సభ 30 వ జాతీయ మహాసభలు 2025 ఏప్రిల్ 15 16 17 తేదీలలో తమిళనాడు రాష్ట్రం నాగపట్నంలో.. జాతీయ మహాసభలు ఏప్రిల్ 8వ తేదీ అనంతపురంలో ఉద్యాన రైతుల రాష్ట్ర సదస్సుకు రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సీపీఐ రైతుసంఘం నాయకులు శ్రీనాథ్ చౌదరి కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి కేశవ్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే రామకృష్ణ హాజరవుతారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమ ప్రాంతాన్ని ఆర్టికల్చర్ హబ్‌గా ప్రకటించింది వెనుకబడిన కరువు పంట కరువు పీడిత ప్రాంతంగా ఉన్న ఉమ్మడి అనంతపురం జిల్లాలో మామిడి అరటి చీని బత్తాయి దానిమ్మ టమాట మిర్చి కూరగాయలు పూలు తదితర పంటలకు కేంద్రంగా ఉందని, రాష్ట్రంలో ఉద్యాన పంటలకు అనువైన భూములు కష్టపడి పండించే రైతులు ఉన్న సాగునీటి వనరులు కరువైనవి పండించిన పంటలకు మద్దతు ధరలు, పంట ఉత్పత్తుల నిల్వ చేసుకునేందుకు కోల్డ్ స్టోరేజీలు , రవాణా సౌకర్యం లేదన్నారు. కరువు సీమలో జలసిరి పథకం ద్వారా అవసరమైన రైతులందరికీ 800 అడుగుల వరకు ఉచితంగా బోర్లు వేయాలని, ప్రతి గ్రామంలో కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం చేపట్టాలన్నారు. చిన్న సన్న రైతులకు కూరగాయ పంటలకు విత్తనాలు 75 శాసన సబ్సిడీపై ఇవ్వాలని, తోటలు పెంపకంలో కొమ్మ కత్తిరింపులు కొరకు కత్తెరలు ఇవ్వాలన్నారు. పంటలు విస్తీర్ణంలో భాగంగా శాశ్వత పందిర్లు మరియు తాత్కాలిక పందిళ్లకు 70 శాతం రాయితీ ఇవ్వాలి వీటన్నిటి పైన జరగబోయే ఆర్టికల్చర్ సదస్సు పైన ప్రతినిధులు రాష్ట్ర నాయకులు వీటి పైన ప్రభుత్వానికి విన్నవిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఎండి రాముడు ఓబన్న రామచంద్ర ఆచారి పాల్గొన్నారు.

మామిడి తోటను పరిశీలించిన రైతు సంఘం నాయకులు

విశాలాంధ్ర, యాడికి : ఏప్రిల్ 8వ తేదీన అనంతపురంలో జరిగే రాష్ట్రస్థాయి హార్టికల్చరర్ సదస్సును జయప్రదం చేయాలని శుక్రవారం ఏపీ రైతు సంఘం పిలుపునిచ్చింది. పెద్దవడుగూరులో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరాముడు యాదవ్, రైతు సంఘం సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో రైతు సంఘం నాయకులతో కలసి కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రాముడు యాదవ్, రైతు సంఘం సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డిలు మాట్లాడుతూ,తాడపత్రి నియోజకవర్గంలో సపోటా, మామిడి, దానిమ్మ, చీని అరటి, నిమ్మ జామ, రేగు,అల్లనేరడితోపాటు అనేక పండ్ల తోటలు రైతులు సాగు చేశారని.. అందులో భాగంగా పెద్దవడుగూరులోని మామిడి తోటను పరిశీలించారు. నియోజకవర్గం వ్యాప్తంగ కోల్డ్ స్టోరేజ్‌లు జ్యూస్ ఫ్యాక్టరీలు లేక పండ్లు నష్టానికి అమ్ముకుంటున్నారని .. పండ్ల ,కాయగూరలు రైతుల సమస్యలపై డ్రైల్యాండ్ హార్టికల్చరల్ సమస్యలపై సదస్సు జరుగుతున్నది కావున రాష్ట్ర వ్యాప్తంగా రైతులు, కౌలు రైతులు ఏప్రిల్8న అనంతపురంలోని జిల్లాపరిషత్ హాలులో జరిగే రాష్టస్థాయి హార్టికల్చరల్ సధస్సుకు హాజరై సమస్యలు సలహాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు నారాయణ, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఆదినారాయణ సిపిఐ మండల సహాయ కార్యదర్శి రంగస్వామి , వడుగూరు శాఖాకార్యదర్శి, రంగనాయకులు అల్లా బకాష్, సుధాకర్ గౌడ్, నాగేంద్ర, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

ఓటమి.. గెలుపుకు విజయ ఆయుధం..

రిజిస్ట్రార్ ఎస్ కృష్ణయ్య

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: ఓటమి గెలుపుకు విజయ ఆయుధం అని జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య ఎస్ కృష్ణయ్య పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురము ఇంజినీరింగ్ కళాశాలలో ఆడిటోరియంలో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు ఐ టూ కే నేషనల్ లెవల్ టెక్నికల్ సింపోయిజం జాతీయ సదస్సు ను రిజిస్ట్రార్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య మాట్లాడుతూ ..ఇంకు బేషన్ సెంటర్ ను ప్రారంభం చేసి విద్యార్థులలో ఉన్న వినూత్న ఆలోచనలకు వేదికగా కల్పిస్తామని తెలిపారు. విద్యార్థులు సమాజంలో ఎదగడానికి అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. సింపోయిజం లు నిర్వహించడం వలన విద్యార్థులు మేధా శక్తి వికాసానికి దోహదం చేస్తుందన్నారు. ఎలక్ట్రికల్ ట్రాన్స్ మిషన్ (నష్టాలు) పూర్తిగా తగ్గించే విధంగా పనిచెయ్యాలని తెలిపారు. రాబోవు కాలంలో ముఖ్యంగా ఎలక్ట్రికల్ వెహికల్స్ , పునరుత్పాధకమైన ఎనర్జీ విభాగాలలో ప్రాముఖ్యత ఉంటుందని తెలిపారు. సరికొత్త ఆలోచనలతో మరింత జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. విదేశాలలో కూడా ఎలక్ట్రికల్ విద్యార్థులకు మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి మాట్లాడుతూ.. రాబోవు కాలంలో సోలార్ విద్యుత్ మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని, ఎలక్ట్రికల్ వెహికల్స్ మరింత అభివృద్ధిలోకి వస్తాయని తెలిపారు. అనంతరం ఈఈఈ విభాగం సావనీర్లు సి.డి.ల రూపంలో విడుదల చేశారు. కన్వీనర్ డాక్టర్ యం. రామ శేఖరరెడ్డి మాట్లాడుతూ..విద్యుత్ వాహనాల కొనుగోలు పెరుగుతుందని, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ అనేది నేటి ఆధునిక టెక్నాలజీ కి వెన్నెముక లాంటిది తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ గా డాక్టర్ శ్రీధర్, ఆచార్య ఎం.విజయ కుమార్, సుజాత, కిరణ్మయి, యన్. విశాలి, నాగ ప్రసాద్ నాయుడు, ఈశ్వర్ రెడ్డి, వి.బి.చిత్ర, డాక్టర్ కె.యఫ్. భారతి, ఓం ప్రకాష్, జితేంద్ర గౌడ్, డా ఎం.అంకారావు, జే. శ్రీనివాసులు, శారద, మాజీ ఆచార్యులు వి. శంకర్ పాల్గొన్నారు.

అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

విశాలాంధ్ర అనంతపురం క్రైం: రాష్ట్రంలోని అవుట్సోర్సింగ్, కార్పొరేషన్ రద్దు చేస్తే మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని మున్సిపల్ శాఖనే వేతనాలు ఇవ్వాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్( ) జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్ శుక్రవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఆప్కాస్ రద్దు చేస్తామని అనేక ప్రకటనలు చేస్తూ కార్మికులను బయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. పాత పద్ధతిలోనే సొంత పార్టీ వారికి గుత్తేదారులుగా ఇవ్వడానికి చేస్తున్న ప్రయత్నాలను వ్యతిరేకిస్తున్నామన్నారు. అవుట్సోర్సింగ్ విధానాలలో మార్పులు తెస్తామని చెబుతున్న ప్రభుత్వ పెద్దలు పర్మినెంట్ చేయాలనే ఆలోచన చేయకపోవడం దుర్మార్గమన్నారు. అవుట్సోర్సింగ్ కార్మికులకు 62 సంలకు పెంచాలని లేకుంటే ఉద్యమాలు చేస్తామన్నారు.

ఆటో బోల్తా పడి పదిమంది కూలీలకు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర, ఉరవకొండ : విడపనకల్లు మండలం కొట్టాలపల్లి గ్రామ సమీపంలో శుక్రవారం ఆటో బోల్తా పడి పదిమంది వ్యవసాయ కూలీలుకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని హుటాహుటిన 108 వాహనంలో ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం ఎనిమిది మంది కూలీలను అనంతపురంకి తరలించారు. కొట్టాలపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు మండలంలోని కరకముక్కల గ్రామంలో మిరప పంటను తొలగించడానికి వెళ్లి వస్తుండగా ఎదురుగా వస్తున్న బైకును తప్పించిపోయి ఆటో ప్రమాదానికి గురైనట్లు కూలీలు తెలిపారు.

కస్తూరిబాకు ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర కనేకల్. : కొత్తపల్లి గ్రామం దగ్గర ఉన్న కేజీవీబీ, కస్తూరిబా పాఠశాలకు ఏప్రిల్ 11 వరకు దరఖాస్తులు స్వీకరిస్తునట్లు కనేకల్ కేజీవీబీ, ఎస్ ఓ ,మంజుల తెలిపారు. 2025, 2026 విద్యా సంవత్సరానికి గాను 6, 11వ తరగతుల ప్రవేశాల కోసం 7 ,8 ,9, 10 ,12 తరగతిలో మిగిలిన సీట్ల భర్తీ కోసం బాలికల నుండి ఆన్లైన్లో దరఖాస్తులను స్వీకరించినట్లు పేర్కొన్నారు. కనేకల్ మండలంలోని కొత్తపల్లి గ్రామం దగ్గర ఉన్న కేజీబీవీలో ఇంటర్మీడియట్ లోని సి ఈ సి గ్రూప్ కూడా అందుబాటులో ఉందన్నారు. అనాథలు, బడి బయట పిల్లలు మానిన వారు, పేద బడుగు, ఎస్ఎస్సి, ఎస్టి,బిసి మైనార్టీ, బిపిఎల్ బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 7075159996కు మరియు 7075039990 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

కులం పుట్టుక-నిర్మూలన పుస్తకం ఆవిష్కరణ

విశాలాంధ్ర : శెట్టూరు : అంబేద్కర్ ఇంగ్లీషులో రాసిన యానిహిలేషన్ అఫ్ క్యాస్ట్ పుస్తకాన్ని తలారి మోహన్ అనువాదం చేసిన కులం పుట్టుక నిర్మూలన పుస్తకం శుక్రవారం ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం నందు ట్రస్ట్ చైర్మన్ బద్దేనాయక్, కోనసీమ జిల్లా వెటర్నరీ డాక్టర్ కిరణ్ చైతన్య, ఎమ్మెస్ రాయుడు ఆవిష్కరించారు అనంతరం మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో కుల వ్యవస్థ నశించిపోడానికి బదులు పెరిగి పెద్దదై బ్రహ్మ రాక్షసి లాగా పెను ప్రమాదం గా తయారైందన్నారు. అసలు కులం ఎలా పుట్టింది? అది నిర్మూలించాలంటే ఏం చేయాలి అనేది బాబాసాహేబ్ చెప్పారు. ఆయన ఇంగ్లీష్‌లో రాసిన ఈ పుస్తకం యానిహిలేషన్ అఫ్ క్యాస్ట్ అనే పుస్తకాన్ని తెలుగులో అందరికీ అర్థమయ్యే భాషలో మోహన్ తలారి అనువాదం చేశాడు

పాఠ్య, నోట్ పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర, బొమ్మనహాళ్, మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన పాఠ్య నోటు పుస్తకాలను శుక్రవారం ప్రిన్సిపల్ మోహన్ కుమార్ పంపిణీ చేశారు. మొదటి రోజు 100 మందికి పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్కు పంపిణీ చేసామని తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా అందజేసిన పుస్తకాల వల్ల విద్యార్థుల తల్లిదండ్రు లకు కొంతమేర ఆర్థిక భారం తగ్గుతుందని అన్నారు. ఇంటర్మీడియట్ ధశ చాలా కీలకమైనదని, ప్రతి ఒక్కరూ ఉజ్వల భవిష్యతు కష్టపడి చదవాలని కోరారు.

చెత్త నుండి సంపద తయారీ కేంద్రం

విశాలాంధ్ర -నార్పల : మండల పరిధిలోని బొందలవాడ గ్రామంలో ఉప సర్పంచ్ ఆలం వెంకట నరసానాయుడు ఆధ్వర్యంలో వీధులలో ర్యాలీగా ఏకమై చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించారు. తమ ఇళ్లలోని చెత్తను రోజువారి పారిశుధ్య కార్మికులకు అందించిన తర్వాత పనికిరాని వ్యర్థాలు ఏ విధంగా గ్రామపంచాయతీ వారు సేంద్రియ ఎరువుల తయారీ, ప్లాస్టిక్ రీసైక్లింగ్ చేశారని. పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసులు క్లుప్తంగా గ్రామస్తులకు తెలియజేశారు. కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటే గ్రామం ఆరోగ్యంగా ఉంటుంది అని గ్రామ మహిళల ఉద్దేశించి చెప్పారు. కార్యక్రమంలో ఈఓఆర్డి శైలజారాణి , పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, ఏపిఎం తిప్పమ్మ పాల్గొన్నారు.

ఒడ్డుపల్లిలో అఖండ రామ సంకీర్తన

విశాలాంధ్ర, ఆత్మకూరు : మండల పరిధిలోని ఒడ్డుపల్లి గ్రామంలో శుక్రవారం నుంచి మూడ్రోరోజులు పాటు అఖండ రామనామ సంకీర్తన నిర్వహిస్తున్నారు. శ్రీరామ నవమి రోజు సీతారాముల కళ్యాణంతో రామనామ సంకీర్తన ముగియనున్నది. గ్రామస్తులు వంతులవారీగా పాల్గొననున్నారు.

సురక్షిత ప్రయాణమే ప్రధాన ధ్యేయం

విశాలాంధ్ర, అనంతపురం క్రైం: ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసే ప్రయాణికుల భద్రతే సంస్థ ప్రధాన ధ్యేయమని ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ మేనేజర్ సుమంత్ ఆదోని అన్నారు. శుక్రవారం స్థానిక రీజినల్ మేనేజర్ కార్యాలయం లో జిల్లాలోని డిపో మేనేజర్లుతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రీజినల్ మేనేజర్ ప్రతి బస్ సర్వీసు పనితీరును, బస్ షెడ్యూల్ టైమింగ్స్‌ను పరిశీలించారు. సెక్టర్ వారీగా బస్ సర్వీసు పనితీరు సమీక్షించి పనితీరు బాగా లేని సర్వీసులను పరిశీలించి రీ షెడ్యూల్ చేయాలని సూచించారు. ఎండాకాలంలో డ్రైవర్లు, కండక్టర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. సమావేశంలో డిప్యూటీ సిటీయం శ్రీలక్ష్మి, డిప్యూటీ సి ఎం ఇ రమేష్ బాబు, డిపో మేనేజర్లు నాగ భూపాల్, శంకర్, కె.విగంగాధర్, హంపన్న పాల్గొన్నారు.

స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వాలి

విశాలాంధ్ర గుత్తి : ఆర్ఎస్ లో శుక్రవారం రైల్వే శాఖలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు స్థానికులకే ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ సామాజిక కార్యకర్తలు గద్దల మస్తాన్, విజయ్, కేఎం రంగనాయకులు ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. రైల్వేలో స్థానికులకు 60 శాతం,.స్థానికేతరులకు 40 శాతం ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. ఈ విషయంపై ఈనెల 6న గుత్తి ఆర్ఎస్ లోనికన్యకా పరమేశ్వరాలయంలో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. సామాజిక కార్యకర్తలు గద్దల మస్తాన్, విజయ్, కేఎం రంగనాయకులు, కొనకొండ్ల సూరి, మధుసూదన్ గుప్తా పాల్గొన్నారు.

మహిళల జీవన ప్రమాణాల పెంచడమే లక్ష్యం..

రాష్ట్ర సెర్ప్ సీఈఓ కరుణ వాకటి

విశాలాంధ్ర, అనంతపురం మహిళల జీవన ప్రమాణాలను పెంపొందించడమే లక్ష్యమని రాష్ట్ర సెర్ప్ సీఈఓ కరుణ వాకటి, పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం నగరంలోని అలెగ్జాండర్ హెూటల్ లో విలువ ఆధారిత మార్కెటింగ్ (వాల్యూ చేంజ్ డెవలప్మెంట్ అండ్ మార్కెటింగ్ ఇంటర్వెన్షన్) పై రాష్ట్రస్థాయి వర్క్ షాప్ ను నిర్వహించగా, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి రాష్ట్ర సెర్ప్ సీఈఓ కరుణ వాకటి, ఐ.ఏ.ఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సెర్ప్ సీఈఓ కరుణ వాకటి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళల జీవన ప్రమాణాలను పెంపొందించడమే లక్ష్యంగా ఫ్లిప్ కార్ట్ మరియు సెర్ప్ ఆధ్వర్యంలో ఎంఓయూ కుదుర్చుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముందుకు వచ్చినందుకు ఫ్లిప్కార్ట్ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. కందులు, వేరుశనగ, బియ్యం, చిరుధాన్యాలు, తదితర పంటలలో రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు పిడిలు, డిపిఎంలు, అత్యంత ప్రముఖ పాత్ర పోషించాలన్నారు. రైతుల పండించే పంటలలో నాణ్యత చాలా ముఖ్యమన్నారు. మార్కెట్‌తో అనుసంధానించబడిన ఉత్పత్తిదారుల సమూహాలను స్థాపించడానికి అట్టడుగు వ్యవసాయ వర్గాల నుండి గ్రామీణ మహిళల ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం ఫ్లిప్కారట్ కృషి చేస్తోందన్నారు. వాల్యూ చైన్ డెవలప్‌మెంట్ (వేరుశెనగ, బెంగాల్ గ్రాము, మొక్కజొన్న మినుములు) మార్కెటింగ్ ఇంటర్వెన్షన్‌పై ఫ్లిప్‌కార్ట్ (ఎం ఓ యూ భాగస్వామి) సహకారంతో 4 ఏప్రిల్ 2025న పైలట్ ప్రాతిపదికన అనంతపురం, శ్రీ సత్యసాయి, కడప, కర్నూలు, నంద్యాల జిల్లాలకు సంబంధించి ఒక రోజు రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్ నిర్వహించబడుతోందన్నారు. దీనిని రైతులంతా ఉపయోగించుకోవాలని సూచించారు.

కలెక్టర్ మాట్లాడుతూ అనంతపురం అలెగ్జాండర్ హెూటల్లో రీజినల్ లెవెల్ వర్క్ షాప్ సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతపురం జిల్లా కేంద్రంగా నిర్వహించిన వర్క్ షాప్‌లో అనంతపురం, శ్రీ సత్య సాయి, కడప, కర్నూలు, నంద్యాల జిల్లాలకు చెందిన పిడీలు, డిపిఎంలు, ఏపీఎం- ఎఫ్పిఓలు, ఎఫ్పిఓ బోర్డు డైరెక్టర్స్, ఏపీఎంలు - ఎంఎస్ లు పాల్గొన్నారన్నారు. రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమక్షంలో ఫ్లిప్ కార్ట్ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ)ఆధ్వర్యంలో ఎంఓయు కుదుర్చుకున్నారన్నారు. అందులో భాగంగా ఐదు జిల్లాలకు సంబంధించి తొలి వర్క్ షాప్ ను నిర్వహించామని పేర్కొన్నారు. అనంతపురం జిల్లా లాంటి గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు తలసరి ఆదాయం పెంచే కార్యక్రమం చేపడుతున్నామన్నారు. దళారుల ఇబ్బందులు లేకుండా ప్రతి కేజీకి ఎక్కువ ధరను తీసుకొచ్చేలా మంచి ఆలోచనను ముఖ్య మంత్రి చేశారని, వర్క్ షాప్ ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. నిర్ణీత గడువులను నిర్ణయించుకుని రాబోయే రోజుల్లో దీనిని ఎలా అమలు చేస్తామనే అంశంపై ఇందులో చర్చించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సెర్ప్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ బి.శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, డీఆర్డీఏ పిడి బి.ఈశ్వరయ్య, ఇతర జిల్లాల డీఆర్డీఏ పిడిలు నరసయ్య, ఆనంద్ నాయక్, శ్రీధర్ రెడ్డి, రమణారెడ్డి, ఫ్లిప్ కార్ట్ గ్రాసరి మేనేజర్ గిరిబాబు, సెర్ప్ అదనపు డైరెక్టర్ సరళ, సెర్ప్ అదనపు డైరెక్టర్ మహిత, డీఆర్డీఏ-వెలుగు డిపిఎం బి.గంగాధర్, జిల్లా సమాఖ్య సెక్రెటరీ, విఓఏలు, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణాన్ని అడ్డుకున్న వైసీపీ కార్యకర్తలు ..

విశాలాంధ్ర పామిడి : సీసీ రోడ్డు నిర్మాణాన్ని వైఎస్ఆర్సిపి కార్యకర్తలు మాజీ వాలంటీర్లు అడ్డుకుంటున్నారు. పామిడి మండలం పి కొండాపురం గ్రామంలో ఎంపీ 25లక్షల నిధులు ఎన్ఆర్జిఎస్ తో గ్రామ అభివృద్ధి కోసం అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ నిధులు మంజూరు చేశారు. గ్రామంలో అభివృద్ధి పనులపై దృష్టి పెట్టాల్సిన కార్యకర్తలు ప్రతీకార చర్యలకు దిగుతున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎంతో అభివృద్ధి విషయంలో ఒకరి పనులు ఒకరు ఒర్వలేక వర్గాలను ప్రేరేపిస్తూ అభివృద్ధికి వైఎస్ఆర్సిపి వర్గం అడ్డుపడుతున్నట్లు గ్రామంలో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో గ్రామంలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులకు అధికార పార్టీకి వైఎస్ఆర్సిపి చెందిన ఇరు వర్గాల మధ్య స్వల్ప వివాదం చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న తాహసిల్దార్ శ్రీధర్ మూర్తి విలేజ్ సర్వేర్లను సర్వే చేపించారు. గ్రామంలో ఉండే ముఖ్య నాయకుడే ప్రజల మధ్య గొడవలు సృష్టిస్తున్నారని ప్రజలు చెవులు కోరుకుంటున్నారు.

డెంటల్ వైద్యుడు ఆత్మహత్య ?

విశాలాంధ్ర, అనంతపురం క్రైం: అనంతపురంలోని రూప డెంటల్ ఆసుపత్రి ను తున్న దంత వైద్యులు మధు ఆత్మహత్య చేసుకున్నారు. సదరు డాక్టర్ శుక్రవారం సాయంత్రం తనఇంటి పై నుంచి పడి మృతి చెందాడనీ తెలుస్తోంది. దంత వైద్యులు ఆత్మహత్య చేసుకున్నాడా? లేక ప్రమాదశాత్తు పడి? మృతి చెందదా అని పోలీసులు విచారణ చేపట్టారు. నగరంలోని రెవెన్యూ కాలనిలో ఘటన చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తు పడి మృతి చెందినట్లు భార్య అనంతపురం త్రీ టౌన్ పోలీసులకు పిర్యాదు చేసింది. రంగం లోకి దిగిన పోలీసులు వైద్యుడీ ఆత్మహత్యకు గల కారణాల పై విచారణ చేస్తున్నారు.

ఒక వైపు అభివృద్ధి.. మరో వైపు సంక్షేమం ..

బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ

విశాలాంధ్ర, పెనుకొండ : అభివృద్ధి ఒకవైపు, మరోవైపు సంక్షేమం సమపాళ్ళలో అమలు చేస్తూ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని మంత్రి సవితమ్మ అన్నారు. మండలంలోని నాగులూరు గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. మొదట జలజీవన్ మిషన్ పథకం కార్యక్రమంలో భాగంగా నాగులూరులో నూతన బోరు వేయటానికి పూజ చేశారు. అనంతరం 1 కోటి 5 లక్షల రూపాయలతో పూర్తి చేసిన సిసి రోడ్డు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల మేరకు ఎన్నో ఏళ్ళుగా పెండింగ్ లో ఉన్న గ్రామీణ రహదారులను ఒక్కొక్కటిగా పూర్తిచేసుకుంటూ వస్తున్నామని తెలిపారు. గతంలో ఎన్టీఆర్ మొదలుకొని ఇప్పుడు చంద్రబాబు నాయుడు వరకూ 200 రూ.2 వేల వరకు పింఛన్‌ను పెంచిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు. త్వరలో పెనుకొండ, రొద్దం పరిసర ప్రాంతాలలో మహిళలకు ఉపాధి కోసం గార్మెంట్స్ పరిశ్రమను ఏర్పాటు చేస్తామని తెలిపారు. గోకులం షెడ్ల నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు. స్కూలు ప్రారంభం కాగానే తల్లికి వందనం కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి 15,000 రూపాయలు అందజేస్తామని ,రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయబోతున్నామని తెలిపారు అనంతరం తురుక పట్నంలో జల హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు, హంద్రీనీవా కాలువ ద్వారా మండలంలోని ఎక్కువ చెరువులకు నీరు నింపుటమే ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు.

రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు

విశాలాంధ్ర, రొద్దం : సీఎం చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టాక రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని గత ఐదేళ్లలో అభివృద్ధి శూన్యమని మంత్రి సవితమ్మ తెలిపారు, శుక్రవారం రొద్దం మండలంలోని నల్లూరు గ్రామంలో 2 కోట్ల 80 లక్షల రూపాయలతో నల్లూరు నుండి కల్లుకుంట గ్రామానికి వెళ్లే రహదారిలో బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం డిఆర్ కొట్టాల గ్రామంలో రూ.1.30 కోట్లతో డిర్ కొట్టాల నుండి దొడగట్టకు వెళ్లే రహదారితో బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ 9 నెలల్లో రొద్దం మండలంలో 11 కోట్ల రూపాయల నిధులతో సిసి రోడ్లు డ్రైనేజీలు ,బ్రిడ్జిల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని అదే విధంగా ఎంజెబి స్కూల్ నిర్మాణం కోసం 17.5 కోట్ల రూపాయల నిధులతో పనులు ప్రారంభించామని తెలిపారు . 50 లక్షల రూపాయల నిధులతో ప్రభుత్వ వైద్యశాలలో ఒక నూతన బిల్డింగ్ ప్రారంభించామని, అదేవిధంగా రైతులకు విద్యుత్ అందించాలని ఉద్దేశంతో 3 కోట్ల 50 లక్షల రూపాయలతో దొడగట్టలో సబ్ స్టేషన్ నిర్మాణం పనులు జరుగుతున్నాయని తెలిపారు. మండల వ్యాప్తంగా 44

కాలువ లైనింగ్ పనులు ఆపాలి

విశాలాంధ్ర పెనుకొండ : రైతులకు నష్టం కలిగించే జీవో నెంబర్ 404,405 లను రద్దుచేసి హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు నిలుపుదల చేసి కాలువను వెడల్పు చేయాలని, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హరి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న పట్టణంలో, మంత్రి సవితమ్మకు వినతిపత్రం అందజేశారు. హంద్రీనీవా ద్వారా ఉమ్మడి అనంతపురం జిల్లాలకు మూడు లక్షల 45 వేల ఎకరాలకు నీరంది తాగు సాగునీరు కొరత తీరి జిల్లా సస్యశ్యామలం అవుతుందని.. కూటమి ప్రభుత్వం జారీ చేసిన 405,405 జీవోల వలన రైతులకు ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతోందన్నారు. లైనింగ్ పనుల వలన భూగర్భ జలాలు అడుగంటి నీరు అందక పంటలు ఎండిపోయి రైతులకు నష్టం వస్తుంది ఈ కార్యక్రమంలో బాబావలి, గంగాధర్, ఫక్రుద్దీన్, లక్ష్మీ నరసప్ప, తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ బిల్లుపై శాంతియుత ర్యాలీ.. నిరసన

విశాలాంధ్ర-హిందూపురం : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దీపిక వేణు రెడ్డి ఆధ్వర్యంలో వక్ఫ్ సవరణ బిల్లుకు ఆమోదం తెలిపిన సందర్భంగా శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు శాంతియుత నిరసన భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం డీటీ. మైనుద్దీన్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మైనారిటీ నాయకులు, కార్యకర్తలు, మైనారిటీ సోదరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

గాలివాన బీభత్సం.. నేలకొరిగిన అరటి చెట్లు

విశాలాంధ్ర-బత్తలపల్లి : మండల కేంద్రంలో గురువారం గాలి వాన కారణంగా పోట్లమర్రి గ్రామంలో అరటి పంట నేలకొరిగింది... చంద్రశేఖర్ అనే రైతు తనకున్న రెండు ఎకరాల పొలంలో అరటి సాగు చేశాడు. గాలివాన బీభత్సం కారణంగా దాదాపుగా 400 పైగా చెట్లు విరిగిపడి తీవ్రంగా నష్టం వాటిలింది. దాదాపు ఎకరానికి రూ.2 నుంచి రూ.3 లక్షల వరకు పెట్టుబడి వచ్చిందని పంట చేతికి వస్తుందన్న తరుణంలో గురువారం సాయంత్రం కురిసిన గాలివానకు దాదాపుగా 400 పైగా అరటి చెట్లు దెబ్బ తిన్నాయన్నారు. అకాల వర్షాల వల్ల నోటి కందిన పంట నేలపాలు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే తమను ఆదుకోవాలని బాధిత రైతు చంద్రశేఖర్ అన్నారు .

కర్నాటక కేఎస్ ఆర్‌టీసీ బస్సు బోల్తా..

నలుగురికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర, అమరాపురం : మండల పరిధిలోని శివరం గొల్లహట్టి, కేశవరం గ్రామాల మధ్య కెఎస్ ఆర్‌టిసి బస్ బోల్తాపడి నలుగురికి తీవ్ర గాయాలైనట్లు రెవిన్యూ అధికారులు పోలీసులు తెలిపారు. కర్నాటక రాష్ట్రం పావగడ తాలూకా సాసలకుంట నుండి బెంగళూరుకు వెళుతున్న కెఎస్ ఆర్టీసీ బస్సు శుక్రవారం ఉదయం 4-30 గంటల సమయంలో అమరాపురం మండలంలోని శివరం గ్రామ సమీపంలో చెరువు వద్ద బోల్తాపడింది. దాదాపు 63మంది ప్రయాణికులు బస్సులో బోల్తా పడిన సమయంలో ఉన్నట్లు ప్రయాణికులు తెలిపారు. బస్సు బోల్తా సమాచారం తెలుసుకున్న ప్రజలు తరలివచ్చి ప్రయాణికులను బస్సు నుండి బయటికు తీశారు. అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. ఎక్కువ మందికి దెబ్బలు తగిలాయి. బస్ బోల్తా సమాచారం అందుకున్న అమరాపురం ఎస్ఐ ఇషాక్ బాషా, ఏఎస్ఐ రామాంజినేయులు తమ సిబ్బంది హుటా హుటిన సంఘటన స్థలం చేరుకుని క్షతగాత్రులను పలు వాహనాలలో ఆస్పత్రికి తరలించారు. మడకశిర ప్రభుత్వ ఆసుపత్రిలో కర్నాటక రాష్ట్రం ఎస్ఆర్ పాల్య లక్ష్మక్క(50). ఎస్సార్ పాల్యం కెంచప్ప(55), కదిరే హళ్లి శిల్ప (28), న్యాయధ గుంటే గాయత్రి(43)లు చికిత్స పొందుతున్నట్లు పోలీసులు తెలిపారు. బస్ కండక్టర్‌కు మరికొందరికి కూడా మూగ దెబ్బలు తగిలాయని.. దీనిపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

శ్రీ రామనవమి వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

- ఎస్పీ వి.రత్న

విశాలాంధ్ర, గోరంట్ల : ఈనెల 6న (ఆదివారం) శ్రీరామనవమి వేడుకలను ప్రజలందరూ ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్పీ వి.రత్న సూచించారు. నవమి వేడుకల సందర్భంగా ఆనవాయితీగా నిర్వహించే ఎద్ల బండ్ల పోటీల నిర్వాహకులు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శుక్రవారం మండలంలోని కరావుల పల్లి తండా సమీపంలోని రామాలయం, ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద నిర్వహించే ఎద్లబండ్ల పోటీల ఏర్పాట్లను ఎస్పీ పెనుగొండ డిఎస్పి వెంకటేశ్వర్లు, రెవిన్యూ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ వేడుకలకు మహారాష్ట్ర మంత్రి సంజయ్ రాథోడ్ హాజరవుతుండడంతో, పర్యటన సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు, డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, ఎద్లబండ్ల పోటీలు జరిగే ప్రాంతంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగు ఏర్పాట్లు చేసుకోవాలని నిర్వాహకులు సునీత శంకర్ లాల్ నాయక్‌కు సూచించారు, జిల్లాలో శ్రీరామనవమి వేడుకల సందర్భంగా అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. జిల్లా ప్రజలంతా భక్తి భావంతో పండుగను జరుపుకోవాలని తెలిపారు. ఎస్పీ వెంట డీఎస్పీలు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, ఎస్‌బి సిఐ బాల సుబ్ర హ్మణ్యం రెడ్డి, గోరంట్ల సిఐ బోయ శేఖర్‌లు ఉన్నారు.

వక్స్ బోర్డ్ బిల్లుపై వైసీపీ నిందారోపణలు సరికావు

ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

విశాలాంధ్ర,కదిరి : వక్స్ బోర్డ్ బిల్లుపై వైసీపీ నిందారోపణలు సరికావని, ముస్లీంల హక్కుల పరిరక్షణ కోసం టీడీపీ కట్టుబడి ఉంటుందని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు.శుక్రవారం స్థానిక ఆర్ అండ్ బి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయ లబ్దికోసం వైసీపీ నాయకులు హత్యా రాజకీయాలు మానుకోవాలని హితువు పలికారు.రామగిరిలో జరిగిన హత్యను రాజకీయ హత్యగా చిత్రికరణ సరి కాదన్నారు. స్వంత బాబాయి వివేకానంద రెడ్డి హత్యను అధికారంలో ఉన్న సమయంలో అధికారాన్ని అడ్డు పెట్టుకొని వాస్తవాలను తొక్కి పెట్టారని స్వంత చెల్లి షర్మిల, వివేకానంద రెడ్డి కుమార్తె సునీతాలకు సమాధానం ఇవ్వాలన్నారు. వివేకానంద రెడ్డి హత్య కేసులో సాక్షులు చనిపోతున్నారా... చంప పడుతున్నారో సభ్య సమాజానికి వివరణ ఇవ్వాలని కోరారు. తన తండ్రి వివేకానంద రెడ్డి హత్యపై న్యాయ న్యాయల కోసం ఎమ్మెల్యేలందరికి సునీత 20పేజీల లేఖ రాసారన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు డైమండ్ ఇర్ఫాన్, గంగయ్య నాయుడు, రాజేంద్ర నాయుడు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మూర్తికి సీపీఐ సన్మానం

విశాలాంధ్ర, ధర్మవరం : పట్టణంలోని కోర్టులో గల న్యాయవాదులకు బార్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల్లో ప్రస్తుత లాయర్ డీఎల్ఎన్ మూర్తి ప్రధాన కార్యదర్శిగా ఎంపిక కావడం పట్ల సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు, సిపిఐ పట్టణ కార్యదర్శి రవికుమార్, సహాయ కార్యదర్శి రమణ, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సకల రాజా, శ్రీధర్ తదితరులు ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులుగా పనిచేస్తూ ఎన్నో విజయాలను చేకూర్చడం జరిగిందన్నారు. తదుపరి లా పూర్తి చేసుకొని కోర్టులో కూడా మంచి గుర్తింపు పొందడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. డిఎల్ఎన్ మూర్తి మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యలపై నిరంతరం పోరాటం జరిపి పరిష్కార దిశగా తాను కృషి చేస్తానని, పేద ప్రజలకు అండగా ఉండాలని తెలిపారు.

మహిళా సంఘాల్లో నిధులు స్వాహాపై న్యాయం చేయండి

విశాలాంధ్ర, అమరాపురం : అమరాపురంలో టీడీపీ కార్యాలయ ఆవరణంలో వీరాపురం గ్రామానికి చెందిన మహిళా సంఘాల సభ్యులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిని కలిసి తమ గ్రామంలో సంఘం నిధులు గతంలో విధులు నిర్వహించిన ఆనిమేటర్ స్వాహా చేశారని.. దీనిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన న్యాయం జరగలేదని వినతి అందజేశారు. మాజీ ఎమ్మెల్సీ జిల్లా స్థాయి పీడీతో పాటు పోలీస్ అధికారులతో కూడా మాట్లాడి స్వాహా జరిగిన నిధులను రికవరీ చేసి మహిళలకు న్యాయం చేయాలని ఫోన్ ద్వారా సూచించారు. అధికారులు దీనిపై విచారణ చేస్తామని రికవరీ కూడా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు వీరాపురం గ్రామానికి తారు రోడ్డు నిర్మాణానికి కోటి రూపాయలు నిధులు మంజూరు చేయడంతో మాజీ ఎమ్మెల్సీకి ఘనంగా టీడీపీ నాయకులు సన్మానం చేశారు.

మామిడి ఎగుమతులపై రైతులకు అవగాహన ..

విశాలాంధ్ర, బుక్కపట్నం : మామిడి రైతుల ఎగుమతులపై శుక్రవారం మండల పరిధిలోని బుచ్చయ్య గారి పల్లి, కొత్తకోట తదితర గ్రామాలలో మామిడి రైతులకు ఉద్యాన శాఖ అధికారి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో మామిడి పంట ఎగుమతులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మామిడి పంటను అధిక సంఖ్యలో భారతదేశం నుంచి అమెరికాకు ఎగుమతులు చేసే ప్రముఖ అగ్రిపార్క్ ఇన్నోవా బయో లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు మామిడి తోటలను సందర్శించి కాయల నాణ్యత సంతృప్తికరంగా ఉందన్నారు. రైతులు దళారులను మోసపోకుండా ఎగుమతులకు అనువైన కాయలను తమ వద్దకు చేరిస్తే ఎటువంటి కమిషన్ లేకుండా రైతులకు సంతృప్తికరమైన ధరలకు తీసుకుంటామని తెలిపారు. రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కంపెనీ ప్రతి నిధులు, గ్రామ రైతు సేవా కేంద్రం అధికారులు గీత, సుధాకర్, సూరి పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ఆలయ ధర్మకర్తగా నారప్ప

విశాలాంధ్ర ధర్మవరం : మండలంలోని గుడ్లూరు ఆంజనేయ స్వామి ఆలయానికి ధర్మకర్తగా ఆలయ ధర్మకర్తగా కే.వీరనారప్పను ఎన్డీఏ కూటమి నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామస్తుల ఆమోదం మేరకు నూతన ఆలయ కమిటీని ఎన్నుకున్నారు. శ్రీరామనవమి వేడుకలను, ఉద్లమాను పరిషను గ్రామస్తుల సహకారంతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆలయ ధర్మకర్తలు టిడిపి సీనియర్ నాయకులు గొట్లూరు శ్రీనివాసులు, నాయకులు అమరేంద్ర, బీజేపీ మండల కన్వీనర్ గాట్లూరు చంద్ర పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.

7 నుంచి ఎన్టీఆర్ వైద్య సేవలు బంద్

విశాలాంధ్ర, ధర్మవరం : ఈనెల 7వ తేదీ నుంచి రాష్ట్రంలోని అన్ని నెట్వర్క్ ఆసుపత్రులలో ఎన్టీఆర్ వైద్య సేవలను పూర్తిగా నిలిపివేస్తున్నట్లు ధర్మవరం ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొన్నేళ్లుగా రాష్ట్ర వ్యాప్తంగా రోగులకు ప్రభుత్వ ఆదేశాల మేరకు చక్కటి వైద్య చికిత్సలను అందించి ఆరోగ్యం కాపాడుతున్నామని, ప్రభుత్వం నుంచి రూ.3,500 కోట్ల బకాయి రావాలని, దీంతో ఆసుపత్రుల నిర్వహణ ప్రస్తుతం చేయలేకపోతున్నామని తెలిపారు. గత ఏడాది ఏప్రిల్ బకాయిలు కూడా ఇవ్వలేదని, చేసిన అప్పులు తీర్చలేకపోతున్నామని ఇప్పటికైనా ఎన్డీఏ ప్రభుత్వం బకాయిలను చెల్లించలని తెలిపారు.

రోగులకు భోజనం పంపిణీ..

విశాలాంధ్ర. ధర్మవరం : మానవులకు చేసే సేవ దైవ సేవతో సమానమని శ్రీ సత్య సాయి సేవా సమితి కన్వీనర్ నామా ప్రసాద్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని 380 మంది రోగులకు, సహాయకులకు భోజనపు ప్యాకెట్లను, వాటర్ ప్యాకెట్లను వైద్యులు, సిస్టర్ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. తరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మాధవి సత్యసాయి సేవా సమితి సభ్యులను అభినందించారు.

శ్రీరామనవమికి పరుగు పందెం పోటీలు

విశాలాంధ్ర ధర్మవరం : మండలంలోని గొట్లూరు గ్రామంలో శ్రీరామనవమి పండుగ ఆరవ తేదీని పురస్కరించుకొని పరుగు పందెం పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్స్ బాలరాజు, సాయి కుమార్ తెలిపారు. అనంతరం మాట్లాడుతూ 2 కిలోమీటర్ల వరకు ఈ పరుగు పందెం ఉంటుందని గొట్లూరు మహంకాలమ్మ, జడ్పీ పాఠశాల నుంచి ఉదయం 6 గంటలకు ప్రారంభిస్తామన్నారు. ఉమ్మడి జిల్లాలోని ఆసక్తి గల క్రీడాకారులు పాల్గొనవచ్చునని తెలిపారు. విజేతలకు మొదటి బహుమతి రూ.5,016, రెండవ బహుమతి రూ.3016, మూడవ బహుమతి రూ.2,016, నాలుగవ బహుమతి రూ.1,016 బహుకరించబడునని తెలిపారు. క్రీడాకారులు 9703832051,6301112051కు సంప్రదించాలన్నారు.

పదో తరగతి విద్యార్థులకు ఇంటర్న్ షిప్

విశాలాంధ్ర ధర్మవరం : పట్టణంలోని జీవీఈ జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు వ్రాసిన విద్యార్థినీలకు వేసవి సెలవుల్లో ఇంటర్న్ షిప్ కార్యక్రమంలో భాగంగా సమగ్ర శిక్ష అభియాన్ వారి ఆధ్వర్యంలో పది రోజులు పాటు శిక్షణ నిర్వహిస్తున్నామని హెడ్మాస్టర్ సుమన, ఒకేషనల్ టీచర్లు కళ్యాణి అనూషలు తెలిపారు. వృత్తి విద్య కోర్సులు రెండు విభాగాలుగా ఉన్నాయని.. యాపిరల్ అండ్ మేడ్ అప్స్ అండ్ బ్యూటీ వెల్నెస్ అను వాటికి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇటువంటి కోర్సులు జీవితంలో ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.

అన్నదానానికి విరాళం..

విశాలాంధ్ర, ధర్మవరం: పుట్టపర్తి రోడ్డు సాయినగర్‌లో వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో సేవా సమితి వారు నిర్వహిస్తున్న అన్నదానానికి రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎలుగోటి సత్య నారాయణప్ప శుక్రవారం రూ.3 లక్షలు ఆర్థిక సహాయాన్ని అందించారు. దాత సత్య నారాయణప్ప మాట్లాడుతూ భక్తి మార్గంలోనే సుఖవంతమైన సంతోషము, మనశ్శాంతి ఉంటుందని తెలిపారు. దాత పేరిటన ప్రత్యేక పూజలు నిర్వహించి సేవాసమితి కమిటీ వారు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అధ్యక్షులు వీరనారాయణ, కార్యదర్శి రామలింగయ్య, ఉపాధ్యక్షులు టిసి. నారాయణరెడ్డి పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్‌కు సన్మానం

విశాలాంధ్ర, ధర్మవరం : కునుతురు గ్రామానికి చెందిన బాబావలి తన ఆటోలో ఒక ప్రయాణికుడివి మొబైల్ పడిపోయి ఉండగా సదరు మొబైల్ ను రూరల్ పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగింది. తదుపరి రూరల్ ఎస్సై శ్రీనివాసులు మొబైల్ ని స్వాధీనం చేసుకొని, విచారణ జరిపించగా ఆ మొబైల్ ఎండోమెంట్ ఆఫీసర్ సెల్ఫోన్ గా గుర్తించడం జరిగింది. తదుపరి ఆ ఫోనును ఎండోమెంట్ ఆఫీసరుకు అప్పగిస్తూ, తన నిజాయితీని చాటుకున్న ఆటో డ్రైవర్ బాబావలిని ఎస్సై ఘనంగా సన్మానించారు.

బీజేపీ మండల కన్వీనర్‌గా రామదాసురావు

విశాలాంధ్ర మడకశిర: మండలంలోని మేలవాయి గ్రామానికి చెందిన రామదాసు రావు బిజెపి రూరల్ మండల కన్వీనర్ గా ఎన్నికయ్యారు. ఎన్నో ఏళ్లుగా భారతీయ జనతా పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న రామదాసు రావుకు వరుసగా రెండవసారి మండల కన్వీనర్ గా ఎన్నిక పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక మిట్ట బండ ఆంజనేయస్వామి దేవాలయంలో బిజెపి కార్యకర్తల ఆధ్వర్యంలో మండల కన్వీనర్ ఎన్నిక జరిగింది. గొప్ప అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షులు జీఎం శేఖర్ కు,జిల్లా ఉపాధ్యక్షులు పురుషోత్తం కు రామదాసు రావు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం పాటుపడతానన్నారు.

పేదలకు కంటి వెలుగును ప్రసాదించడమే లక్ష్యం..

విశాలాంధ్ర, ధర్మవరం : పేదలకు కంటి వెలుగులు ప్రసాదించడమే రోటరీ క్లబ్ ప్రధాన లక్ష్యమని అధ్యక్షుడు జయసింహ, కార్యదర్శి నాగభూషణం, కోశాధికారి సుదర్శన్ గుప్తా, క్యాంపు చైర్మన్ పుట్లూరు రాజశేఖర్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని సాంస్కృతిక మండలిలో ఈనెల 13వ తేదీన నిర్వహించబడే ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరం కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు దాసరి నారాయణప్ప, జ్ఞాపకార్థం సతీమణి దాసరి బసమ్మ, కోడలు దాసరి లక్ష్మీదేవి, కుమారుడు దాసరి రామచంద్ర దాతృత్వంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరము రోటరీ క్లబ్, శంకర కంటి ఆసుపత్రి బెంగళూరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ - శ్రీ సత్యసాయి జిల్లా వారి సహకారంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల లో (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) ఉదయం 7:00 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించబడునని తెలిపారు. ఉచిత వైద్య శిబిరలతోపాటు ఆపరేషన్కు ఎంపికైన వారికి ఉచిత ఆపరేషన్లు, ఉచిత రవాణా, ఉచిత వశతి, ఉచిత భోజనం, ఉచితంగా అద్దాలను కూడా పంపిణీ చేస్తామని తెలిపారు. శిబిరానికి వచ్చువారు రేషన్ కార్డు లేదా ఓటర్ గుర్తింపు కార్డులలో ఏదైనా రెండు జిరాక్స్ కాపీలు మూడు ఫోటోలు తప్పకుండా తీసుకొని రావాలని తెలిపారు. బిపి ,షుగర్ ఉన్నవారు పరీక్షలు నిర్వహించుకొని తగ్గించుకొని రావాలని తెలిపారు. కంటి నిపుణుల సలహాలతో కళ్ళలలో ఉచిత లెన్స్ కూడా అమర్చబడునని తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో గల కంటి సమస్య ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో నరేంద్రరెడ్డి, సత్రశాల ప్రసన్న కుమార్, కొండయ్య, దాత దాసరి రామచంద్ర పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర లేపాక్షి : లేపాక్షి పంచాయితీ కార్యాలయం ఆవరణంలో నూతనంగా నిర్మిస్తున్న లేపాక్షి దుర్గాదేవి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి శుక్రవారం మధ్యాహ్నం ప్రెస్ క్లబ్ కమిటి సభ్యులకు రూ. 79 వేలు విరాళం అందజేసారు. లేపాక్షి మండల ఉపాధ్యాయుల బృందం రూ 58 వేలు, ఎంఈఓ -1 నాగరాజు రూ.10116లు, ఎంఈఓ-2 కుళ్లాయప్ప రూ.1000లు, మండలంలోని పి.సడ్లపల్లి గ్రామానికి చెందిన రియల్ ఎస్టేటర్ ఆంజనేయరెడ్డి రూ.10 వేలు కల్లూరు మాజీ సర్పంచ్ నరసింహమూర్తి 5 వేలు విరాళాలను అందజేసారు. ఈ సందర్భంగా విరాళ దాతలకు ప్రెస్ క్లబ్ కమిటి సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు..

వారం లోపు హైవే రోడ్డు పనులు ప్రారంభం

విశాలాంధ్ర, గోరంట్ల : పట్టణంలోని కూరగాయల మార్కెట్ బైపాస్ రోడ్డు పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి, అయితే మంత్రి సవితమ్మ దృష్టికి స్థానిక మేజర్ పంచాయతీ సర్పంచ్ సరోజ నాగే నాయక్,మండల కన్వీనర్ సోమశేఖర్, తదితరులు తీసుకెళ్ళారు, దీంతో వెంటనే ఆర్ అండ్ బి ఎస్ఈ నాగరాజు తో మంత్రి ఫైనల్ చేసి పనులు ప్రారంభించాలని ఆదేశించారు..ప్రధానంగా బైపాస్ రోడ్డు లోని డివైడర్లకు ఒకవైపున ఏడున్నర మీటరు చొప్పున రోడ్డు వెడల్పుతో పాటు డ్రైనేజీ ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు.

ఎం.ఆర్.జి.ఎస్ జూనియర్ ఇంజనీర్‌గా జగదీష్

విశాలాంధ్ర, గుడిబండ : మండలంలోని మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ చెక్ మెజర్మెంట్ లక్ష్మీ నాయక్ ఇటీవల బదిలీపై వెళ్లారు. ఈ క్రమంలో బదిలీలో భాగంగా అమరాపురం మండలంలో జూనియర్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న జగదీష్ గుడిబండ కు బదిలీ పై వచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు అందుబాటులో ఉంటూ కూలీల ఆర్థిక స్వావలంబనకు కృషి చేస్తానని తెలిపారు.

వ్యక్తిపై తేనెటీగలు దాడి

విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధిలోని టి.డిపల్లి గ్రామానికి చెందిన రైతు మారేగౌడు 58సం.శుక్రవారం తేనెటీగలు దాడి చేశాయి.. రైతు మారేగౌడ్ తన పొలంలొ పనిచేస్తుండగా పక్కనే ఉన్న తేనె పట్టును కోతులు కదిలించడంతో తేనెటీగలు దాడి చేశాయి. స్థానికులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు డాక్టర్ ప్రథమ చికిత్స నిర్వహించి మడకశిర ఆసుపత్రికి తరలించారు.

ప్రత్యామ్నాయ విత్తనాల వినియోగంపై తనిఖీ

విశాలాంధ్ర, ముదిగుబ్బ : అనంతపురం భూసార పరీక్ష కేంద్రం ఏ డి ఏ రోజా పుష్పలత మండలంలోని జొన్నలకొత్తపల్లె, సంకేపల్లి, ముదిగుబ్బ గ్రామాల్లో పర్యటించి, గత ఖరీఫ్ సీజన్‌లో రైతులకు సబ్సిడీపై అందచేసిన ప్రత్యామ్నాయ విత్తనాల వినియోగంపై తనిఖీ నిర్వహించారు. మండలంలో 860 క్వింటాళ్ల ఉలవలు, 71 క్వింటాళ్ల పెసర విత్తనాలు సబ్సిడీపై అందజేశారు. కొందరు విత్తనాలు తీసుకున్నప్పటికీ పంటలు వేయకపోవడానికి కారణాలు తెలుసుకొనుటకు రైతులతో సమావేశమై వివరాలు ప్రభుత్వానికి పంపారు. భూసార పరీక్షల ఆవశ్యకతను రైతులకు వివరించారు. ఏఓ లక్ష్మీనరసింహులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించండి

విశాలాంధ్ర-నంబులపూలకుంట : మేకల చెరువు పంచాయతీ హరిజనవాడలో సరైన మంచినీటి సౌకర్యం కల్పించడం లేదని, వీధి లైట్లు వెలగక గ్రామం మొత్తం అంధకారంలో వుంటున్నదని బీజేపీ నాయకులు జయరాం ఆరోపించారు. వాటర్ ట్యాంక్ శుభ్రపరచక కొన్ని సంవత్సరాలు గడుస్తున్నదని నీరు కలుషితమవుతున్నదని పేర్కొన్నారు. మౌలిక వసతుల కోసం సర్పంచ్, పంచాయతీ కార్యదర్శికి ఎన్ని సార్లు సూచించిన ప్రయోజనం లేదని,ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

పాఠశాలకు మైక్ సెట్ అందజేత

విశాలాంధ్ర-అగళి : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2008-2009 బ్యాచ్ పూర్వ విద్యార్థులు రూ.20 వేల విలువచేసే మైక్ సెట్‌ను శుక్రవారం తమ పాఠశాలకు బహుకరించారు. పాఠశాల అభివృద్ధి కి తమవంతు కృషి చేయాలన్నా ఆలోచన రావడం గొప్ప విషయమని ప్రధానోపాధ్యాయులు వరదరాజులు ఉపాధ్యాయులు అభినందించారు.

చౌళూరు గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్

విశాలాంధ్ర-హిందూపురం : మండలంలోని చౌళూరు గ్రామంలో హిందూపురం సీఐ ఆధ్వర్యంలో శుక్రవారం కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలో గల రౌడీ షీటర్ల ఇళ్లలో తనిఖీలు నిర్వహించి, వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. ప్రజలకు సైబర్ నేరాలు శక్తి యాప్ గురించి వివరించారు. అనంతరం రికార్డ్ లు లేని రెండు బైక్ లను సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో హిందూపూర్ వన్ టౌన్, టూ టౌన్, రూరల్ సర్కిల్ సీ ఐ లు రాజగోపాల్, కరీం భాష, జనార్ధన ఆంజనేయులు తోపాటు సబ్ డివిజన్ పోలీసు సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

జిల్లాలో 614.0 మి.మీ. వర్షపాతం

విశాలాంధ్ర, పుట్టపర్తి : జిల్లాలో గురువారం రాత్రి 8 గంటల నుంచి శుక్రవారం 6 గంటల వరకు ఉరుములు మెరుపులు ఈదురు గాలులతో వర్షం కురిసింది. జిల్లా వ్యాప్తంగా 614.0 మి. మీ. వర్షపాతం నమోదయింది. జిల్లాలో 32 మండలాలకు గాను ఐదు మండలాలు మినహా మిగిలిన 27 మండలాల్లో ఒక మోస్తారు వర్షంతో పాటు కొన్నిచోట్ల భారీగా వర్షం పడింది. ఈదురు గాలులకు పలుచోట్ల మామిడి తోటల్లో మామిడికాయలు రాలిపడ్డాయి. అలాగే నల్లమాడ మండలంలో వరి పంటతో పాటు మొక్కజొన్న పంట నేలకొరిగింది. అత్యధికంగా నల్లమాడ మండలంలో 59.4 మి. మీ. కనగానిపల్లిలో 51.4 మి. మీ. సి. కె. పల్లి లో 45.6 మి.మీ. కురియగా మిగతా మండలాల్లో ఒక మోస్తారు వర్షం కురిసింది. అకాల వర్షానికి చేతికొచ్చిన వరి పంట సుమారు 20 హెక్టార్లలో దెబ్బతినిందని తెలుస్తోంది.

విభిన్న ప్రతిభావంతులకు రుణాలు పంపిణీ

విశాలాంధ్ర పుట్టపర్తి:- జిల్లాలో విభిన్న ప్రతిభావంతులకు రూ.47 లక్షల రుణాలు సెల్ ఫోన్లు పంపిణీ చేశామని కలెక్టర్ టీఎస్ చేతన్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జాతీయ దివ్యాంగుల ఆర్థిక అభివృద్ధి సంస్థ ఆంధ్ర ప్రదేశ్ విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సహాయ సంస్థ ద్వారా 17 మంది విభిన్న ప్రతిభావంతులకు రూ.38.50 విలువ గల రుణాలు, డిగ్రీ ఇతర వృత్తి విద్య కోర్సులు అభ్యసిస్తున్న 15 మంది విభిన్న ప్రతిభావంతుల కుల్యాప్ ట్యాప్‌లు పంపిణీ చేశామన్నారు. 13 మంది బధిరులకు టచ్‌ఫోన్లు, 5 వీల్ చైర్లు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమములో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఉమ్మడి జిల్లా సహాయ సంచాలకులు వినోద్, విభిన్న ప్రతిభావంతుల, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శనివారం 05, ఏప్రిల్ 2025

పీసీపీఎన్‌డీటీ యాక్టివ్‌పై సమావేశం

విశాలాంధ్ర - అనంతపురం : ఆర్డీవో కేశవ నాయుడు అధ్యక్షతన పిసిపిఎన్‌డిటి యాక్ట్ అములలో భాగంగా సబ్ డివిజనల్ కమిటీ మీటింగ్ ఆర్‌డిఓ ఆఫీస్ అనంతపురం నందు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ కేశవనాయుడు మాట్లాడుతూ భ్రూణ హత్యలపై నిఘా ఉంచి భ్రూణ హత్యలు ప్రోత్సహించిన వైద్యులకు సహరించిన వారికి శిక్షపడేలా చేసి ఆస్పత్రులను వెంటనే సీజ్ చేసి పత్రికా ప్రకటన మూలంగా ప్రజలకు తెలియజేసేలా చూడాలన్నారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ కూడా తన సిబ్బందితో అనంతపురం డివిజన్లోని మందుల షాపులపై దాడి చేసి ఎంటిపి మందులు గైనకాలజిస్ట్ ,ప్రీక్రిప్షన్ లేకుండా ఇచ్చిన మందుల షాపులను సీజ్ చేయవలసినదిగా ఆదేశించారు. ఈ సమావేశం లో గైనకాలజిస్ట్ డాక్టర్ సౌజన్య, చిన్నపిల్లల వ్యాభాగము నుంచి డాక్టర్ రవికుమార్, పేతాలజిస్ట్ డాక్టర్ శ్రావణి, ఆర్డిటి నుంచి డాక్టర్ దుర్గేష్, ప్రోగ్రాం ఆఫీసర్ డా రవిశంకర్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి శ్రీ యాదవ్, ఐఅండ్ పి ఆర్ నుంచి గురు స్వామి శెట్టి, రెడ్స్ నుంచి భానుజ, హెడ్స్ నుంచి, రామ్మోహన్, ఐసిడిఎస్ నుంచి సంధ్య, డెమో, ఎం త్యాగరాజు, గంగాధర్ ,లీగల్ మానిటర్ కన్సల్టింగ్, ఆషారాణి, సి వెంకటేష్ హెచ్ఈ, పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో మృతి చెందిన కుటుంబానికి పరిహారం అందజేసిన మంత్రి

విశాలాంధ్ర - పెనుకొండ : విద్యుత్ షాక్‌తో మృతి చెందిన పెనుకొండ మండలం మరువపల్లి గ్రామానికి చెందిన అలివేళమ్మ 2024 అక్టోబర్ 24వ తేదీన విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. ఘటన గురించి తెలుసుకున్న మంత్రి సవితమ్మ ఈ విషయాన్ని విద్యుత్ శాఖ అధికారులకు తెలిపారు. స్పందించిన ప్రభుత్వం మృతుని కుటుంబానికి రూ. 5లక్షల పరిహారం మంజూరు చేసింది. ఆచెక్కును నేడు తన క్యాంపు కార్యాల యంలో చాకలి అలివేళమ్మ భర్త రామచంద్ర కుటుంబ సభ్యులకు మంత్రి సవితమ్మ అందజేశారు. ఈ సందర్భంగా వారు తమ కుటుంబానికి అండగా నిలిచిన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడకి, మంత్రి సవితమ్మకి అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా ఎస్ఈ, సురేంద్ర విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని అనాథ శవం లభ్యం

విశాలాంధ్ర- డి.హీరేహాల్ : మండలం లోని లింగమన హళ్లి హైవే వద్ద ఒక గుర్తు తెలియని మగ అనాథ శవం పడి ఉన్నది. అతని వయస్సు సుమారు 75 సంవత్సరాలు ఉండవచ్చు. ఎత్తు 5 అడుగులు,బక్క పలుచగా ఉండి, నీలం రంగు షర్టు, డార్క్ సిమెంట్ కలర్ ప్యాంటు కలవు. ఈ వ్యక్తి గత కొన్ని రోజులుగా చుట్టుపక్కల అడుక్కొని తిం టూ ఉండినాడని చుట్టుపక్కల వారి సమాచారం.భోజనం చేస్తూ ఉండి నీరు లేక మృతి చెందినట్లు చుట్టుపక్కలవారి సమాచారం.ఎవరైనా గుర్తు పట్టిన యెడల 949010 9174 ఫోన్ నెంబర్‌కు సమాచారం అందించాలని ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు.

తలారి మృతికి ఉద్యోగులు సంతాపం

విశాలాంధ్ర - ఉరవకొండ : ఉరవకొండ మండలం లత్తవరం గ్రామంలో తలారిగా విధులు నిర్వహిస్తున్న తలారి జయమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఉరవకొండ తాసిల్దార్ మహబూబ్ బాషా, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, వీఆర్వో షేక్షావలి, నాగన్న వీఆర్ఏలు పెద్దన్న, రవి, గణేష్, సురేష్ బాబు, సుంకన్న, ఓబులేసు, శర్మాష్ తో పాటు లత్తవరం గ్రామ మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప, వంకలపాటి మోహన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆశిర్ బాబు, సర్వేర్ సురేంద్ర అగ్రికల్చరల్ అసిస్టెంట్ గోపాల్ నాయక్, సచివాలయ సిబ్బంది భౌతిక కాయాని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. దహన సంస్కారల కోసం రెవిన్యూ అధికారులు తరపున 25వేలు అలాగే బోధపాటి గోవిందప్ప 5వేలు నగదు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

వైసీపీ పట్టణ ప్రధాన కార్యదర్శికి సన్మానం

విశాలాంధ్ర - పామిడి : అనంతపురం జిల్లా పామిడి పట్టణ ప్రధాన కార్యదర్శిగా కల్లుమడి విభూది కాసిం వైసిపి పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి గురువారం ఉదయం పామిడి కమిటీలో ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం పామిడి మండలం పి కొండాపురం గ్రామంలో కల్లుమడి కొండయ్య ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు ఆయనను పెద్ద ఎత్తున వచ్చి మర్యాదపూర్వకంగా కలిసి శాలవా పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా కాసిం మాట్లాడుతూ నాకు సహకరించిన గుంతకల్ మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డికి, జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నకేశవరెడ్డికి నాపై నమ్మకం ఉంచి ఈ పదవి బాధ్యతను అప్పగించిన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

వైసీపీ నాయకుడిని పరామర్శించిన ఎంపీపీ

విశాలాంధ్ర-ఉరవకొండ: మండలంలోని వ్యాసాపురం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి పార్టీ బీసీ సెల్ జిల్లా నాయకులు ఉలిగప్ప గత రెండు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. అనంతపురంలో చికిత్స తీసుకున్న అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వైసీపీ నాయకుడు ఉల్లిగప్పను శుక్రవారం ఉరవకొండ ఎంపీపీ వెలుగొండ నరసింహులు గ్రామానికి వెళ్లి పరామర్శించారు. ప్రమాదం జరిగిన సంఘటన గురించి ఆరా తీసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు

7 నుండి ఇంటర్ ప్రవేశాలు

విశాలాంధ్ర - కనేకల్ : కనేకల్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు 2025-26 సంవత్సరానికి గాను కళాశాలను తిరిగి ప్రారంభిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఆంజనేయులు తెలిపారు. పదో తరగతి ధృవపత్రాలపై బైపిసి, ఎంపీసీ, సీఈసీ, ఎం బైపీసీ, ఎస్ ఇసీ మొదటి సంవత్సరంలో చేరే విద్యార్థులు ఒకేషనల్ ఈ గ్రూపులో జాయిన్ అవ్వచ్చు అని ఈ గ్రూపుల ప్రవేశాల కొరకు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులు ఆధార్ కార్డు, 10వ తరగతి హాల్ టికెట్ ,ఫోటోలను తీసుకురావాలని తెలిపారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు కళాశాలలో తరగతులు ప్రారంభమైనవి అలాగే విద్యార్థులకు మధ్యాహ్న భోజన పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ ,రికార్డ్స్ పోటీ పరీక్షలకు సరిపడా మెటీరియల్స్ అందిస్తున్నట్లు ప్రిన్సిపల్ పేర్కొన్నారు. ఈనెల 23వ తేదీ వరకు తరగతులు నిర్వహించి మళ్లీ తిరిగి వేసవి సెలవులో అనంతరం జూన్ 2న ప్రారంభం అవుతాయని కాలేజీ ప్రిన్సిపల్ ఆంజనేయులు తెలిపారు.

ఉద్యాన పంటల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర- ఆత్మకూరు : ఈనెల 8న అనంతపురంలో నిర్వహించే ఆంధ్రప్రదేశ్, ఉద్యానవన పంటల రాష్ట్ర సదస్సును జిల్లా కౌలు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి నీళ్లపాల రామకృష్ణ కోరారు. సందర్భంగా ఆత్మకూరులో రాష్ట్ర సదస్సు కరపత్రాలను విడుదల చేశారు. ఆత్మకూరు, పాపంపల్లి, మూట్టాల, గొరిదిండ్ల, తాండ, వేపచెర్ల, తండాల రైతులను కలిసి కౌలు రైతు సదస్సు తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. వెనుకబడిన ప్రాంతాలలో పండ్ల తోటల పెంపకాన్ని అభివృద్ధి చేస్తామని ప్రభుత్వము చెప్పడం జరిగింది. జిల్లాను హార్టికల్చర్ హబ్‌కు విస్తృతంగా నిధులు విడుదల చేయాలని అనంతపురం జిల్లా మెట్ట ప్రాంతం అందుకోసం నీటు తడులకు తట్టుకునే పండ్ల మొక్కలను అభివృద్ధిచేయాలి అధికార యంత్రాంగానికి విజ్ఞప్తి చేశారు. ఉద్యాన పంటలను జిల్లాలో రైతులు కష్టపడి పండ్లు కూరగాయలు పండిస్తే గిట్టుబాటు ధర లేక మరోపక్క కోల్డ్ స్టోరేజ్ లులేక పంటలు గిట్టుబాటు లేకున్నా నష్టానికి అమ్ముకోవడం జరుగుతున్నదని, మరోపక్క దళారుల వ్యవస్థ అధికమవుతునందున కోసం పండ్లు కాయగూరలు పండించే రైతుల సమస్యలపై డ్రైల్యాండ్ హార్టికల్చరల్ సమస్యలపై సదస్సు జరుగుతున్నది. కావున రాష్ట్ర వ్యాప్తంగా రైతులు కౌలు రైతులు హాజరవుతున్నారు. అందుకోసం ఈ నెల 8వతారీఖున జిల్లాకేంద్రములోని జిల్లా పరిషత్ హాలులో ఈ సదస్సు జరుగుతుందని దీనిని విజయవంతం చేయాలని జిల్లా రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి బి.రామాంజనేయులు, ఓబులేసు, మల్లికార్జున, నారాయణ, గోవిందు, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

గోల్డ్ మెడలిస్ట్ షంషీర్‌కు ప్రోత్సాహక బహుమతి

విశాలాంధ్ర - గోరంట్ల : జమియత్ ఉలమా ఏ హింద్ కమిటీ గోరంట్ల సంస్థ ఆధ్వర్యంలో జమియత్ గోరంట్ల మండల అధ్యక్షులు మౌలానా షఫీవుల్లా సాబ్ చేతుల మీదుగా గోరంట్ల పట్టణానికి చెందిన షేక్ షంషీర్ అనే విద్యార్థి, సినీ నటులు డాక్టర్ మోహన్ బాబు డీమ్డ్ విశ్వవిద్యాలయంలో మూడు సంవత్సరాల డిప్లొమా సివిల్ ఇంజనీరింగ్ భాగంలో ప్రతిభ కనపరచి, గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా శుక్రవారం విద్యార్థికి అభినందనలు తెలియజేస్తూ శాలువా తో సత్కరించారు,అలాగే విద్యా ప్రోత్సాహకంగా 10,000/- రూ.లు. నగదు జమియత్ ఉలమా గోరంట్ల సంస్థ ద్వారా అందించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు మాట్లాడుతూ చదువు అనేది మన జీవితాల్లో వెలుగు నింపేది కాబట్టి ప్రతి ఒక్కరూ శ్రద్ధతో చదివి ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరారు, అదేవిధంగా ఎన్నో సేవా కార్యక్రమాలు,పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం ఈ సంస్థ ద్వారా నిర్వహించడం చాలా ఆనందకరంగా ఉందన్నారు, ఎటువంటి మంచి పనులకైనా తమ వంతు సహాయ సహకారాలు అందించడానికి గోరంట్ల జమియత్ ఉలమా సంస్థ ముందుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మౌలానా షఫీవుల్లా, సభ్యులు మౌలానా అబ్దుల్లా, హాఫీస్ జావీద్, ఎజాజ్, అజ్మతుల్లా తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కోసం పాటుపడతాం

విశాలాంధ్ర - అనంతపురం :కురుగుంట గ్రామం నందు ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ -2, ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో "నేషనల్ సర్వీస్ స్కీం స్పెషల్ క్యాంప్"లో భాగంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పై అవగాహన ర్యాలీ పరిసరాల పరిశుభ్రతను అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారిని ఎం.విష్ణు ప్రియ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్‌లో భాగంగా కురుగుంట గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పై అవగాహన ర్యాలీ నిర్వహిస్తూ స్థానిక పార్కు గ్రౌండ్ను శ్రమదానంతో విద్యార్థులంతా పరిశుభ్రం చేయడం జరిగిందన్నారు. ప్రజలకు తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు తెలియపరుస్తూ పాల్గొన్న యువతతో పరిశుభ్రతపై నినాదాలు చేస్తూ వీధులన్నీ తిరిగి అవగాహన కల్పించారన్నారు. విద్యార్థులతో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రపై ప్రతిజ్ఞ చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి జి.ప్రిసల్లా, బోయ రాశి, ఇండియన్ రెడ్ క్రాస్ వాలంటీర్ కె.మహేంద్ర ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సంతోష్ నాయక్, తిప్పేస్వామి, అభిషేక్ నాయక్,మురళీకృష్ణ,హరిత,వెంకట సాయి తదితరులు మొదలైన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

షోరూం ప్రారంభించిన మాజీ ఎమ్మెల్సీ

విశాలాంధ్ర - అమరాపురం : మండల కేంద్రమైన అమరాపురంలో అయ్యప్ప స్వామి దేవస్థానం కాంప్లెక్స్ నందు శుక్రవారం స్వాతి హోమ్ అప్లయన్స్ మరియు మొబైల్స్ మెగా షోరూంను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు చంద్రప్పలు టీడీపీ ముఖ్య నాయకుల సమక్షంలో రిబ్బన్ కట్ చేసి దేవత పూజలో పాల్గొన్నారు. నిర్వాహకులు చంద్రప్ప తమ కుటుంబ సభ్యులతో మాజీ ఎమ్మెల్సీని ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి మండల తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గణేష్, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి మాజీ కన్వీనర్ శివరుద్రప్ప, నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మంజు తారక్, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, పట్టణ తెలుగువత అధ్యక్షుడు నాగరాజు, జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి, మాజీ ఎంపీపీలు కృష్ణమూర్తి, రామిరెడ్డి ,మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గొల్ల మారంపల్లి రామచంద్రప్ప, మాజీ ఎంపీటీసీ లు శివకుమార్ ,రవి ప్రకాష్, చంద్రప్ప, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చన్నప్ప, ఎంపీటీసీ ఓంకార్ స్వామి, చన్న బసప్ప, మైనార్టీ నాయకుడు దాదాపీర్,, ఐ టి డి పి అధ్యక్షుడు నింగె గౌడ్, ఆయకట్టు ప్రెసిడెంట్ గురు సిద్దప్ప, తెలుగు యువత అధ్యక్షుడు బాలకృష్ణ, మాజీ సర్పంచ్ పాండురంగప్ప, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్త చనిపోవడం చాలా బాధాకరం

నివాళులర్పించిన మంత్రి సవితమ్మ

విశాలాంధ్ర - పరిగి : మండల పరిధిలోని పెద్దిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త హేమంత్ కుమార్ గురువారం రోజున పెద్దిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో పెన్నా నది పరివాహక ప్రాంతంలో ఇసుక తవ్వకాలు చేస్తుండగా మట్టి పెల్లలు పడి చనిపోయారు. శుక్రవారం వారి ఇంటికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి పార్టీ జెండా కప్పి నివాళులర్పించిన మంత్రి సవితమ్మ హేమంత్ కుమార్, చనిపోవడం చాలా బాధాకరమని , పార్టీ కార్యక్రమంలో చాలా చురుగ్గా పాల్గొనేవారిని తెలిపారు. కుటుంబం సభ్యులను పరామర్శిస్తూ అధైర్య పడకండి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించిన మంత్రి, ఈ కార్యక్రమంలో పరిగి మండల కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ కుటుంబానికి మంత్రి భరోసా

విశాలాంధ్ర - రొద్దం : మండల పరిధిలోని చోలేమర్రి గ్రామం నందు తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ జయరాములు గతవారం క్రితం అనారోగ్యంతో బాధపడుతూ చనిపోగా శుక్రవారం వారి ఇంటికి వెళ్లి జయరాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండండి అండగా ఉంటామని భరోసా కల్పించిన మంత్రి జయ రాములు పార్టీకి ఎనలేని కృషి చేశారని వారి కుటుంబమంతా తెలుగుదేశం పార్టీకి ఎప్పుడు అండగా ఉండేదని కావున జయరాము మృతి పార్టీకి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రితోపాటుగా కూటమి నాయకులు పాల్గొన్నారు.

సీతారాముల కల్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు

విశాలాంధ్ర - ముదిగుబ్బ : ముదిగుబ్బ పాత ఊర్లో 6వ తారీఖున ఆదివారం సీతారాముల కళ్యాణ మహోత్సవం ముదిగుబ్బ గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా, ఆహ్లాదకరమైన వాతావరణంలో వేద పండితులు నడుము కళ్యాణ మహోత్సవం జరగనున్నది, ఉదయం స్వామి వారి మంగళసూత్రం ఊరేగింపుగా వెళ్లి, తిరిగి కళ్యాణ మండపంలో స్వామివారి కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం ఆ నవాయితీగా వస్తూ ఉన్నది,తదుపరి అన్న మహాప్రసదాలు సాయంత్రం 6గంటలకు ఉత్సవ మూర్తులు గ్రామోత్సవం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయడం జరుగుతున్నది, భక్తులు పెద్ద ఎత్తున ఇక్కడికి విచ్చేసి స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని జయప్రదం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

భారతీయ జనతా పార్టీ సమావేశం

విశాలాంధ్ర - గోరంట్ల : పట్టణం లోని బీజేపీ పార్టీ కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్ నాయకత్వంలో 6 వ తేదీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గోరంట్ల మండల బిజెపి అధ్యక్షులు బోయ లక్ష్మీ నారాయణ అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు, అలాగే వారు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ఇంటిపైన బిజెపి జండా ఆవిష్కరించాలని కార్యకర్తలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శంకర్ రెడ్డి, మేదర శ్రీనివాసులు, నాగరాజు యాదవ్, ఈశ్వర్ రెడ్డి, భజంత్రీ శంకర్, లక్ష్మి, నరసింహ ,లక్ష్మీదేవి, వెంకటాచలం, రామాంజనేయులు, మాచర్ల హరీష్, చంద్ర శేఖర్ రెడ్డి, జేకే జగన్ మోహన్ ,కళ్యాణ్ కుమార్, చుండూరి వాండ్ల పల్లి వెంకటేష్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

వారం లోపు హైవే రోడ్డు పనులు ప్రారంభం

విశాలాంధ్ర, గోరంట్ల : పట్టణంలోని కూరగాయల మార్కెట్ బైపాస్ రోడ్డు పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి, అయితే మంత్రి సవితమ్మ దృష్టికి స్థానిక మేజర్ పంచాయతీ సర్పంచ్ సరోజ నాగే నాయక్,మండల కన్వీనర్ సోమశేఖర్, తదితరులు తీసుకెళ్ళారు, దీంతో వెంటనే ఆర్ అండ్ బి ఎస్ఈ నాగరాజు తో మంత్రి ఫైనల్ చేసి పనులు ప్రారంభించాలని ఆదేశించారు..ప్రధానంగా బైపాస్ రోడ్డు లోని డివైడర్లకు ఒకవైపున ఏడున్నర మీటరు చొప్పున రోడ్డు వెడల్పుతో పాటు డ్రైనేజీ ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు.

నేటి నుండి లక్ష్మీనారాయణుడి బ్రహ్మోత్సవాలు

విషలాంధ్ర - బుక్కపట్నం : మండల కేంద్రంలోని అతి పురాతనమైన లక్ష్మీనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభమవుతాయని ఆలయ ప్రధాన పురోహితులు హరి స్వామి, గురు స్వామిలు తెలిపారు. నేడు అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమై 15వ తేదీన ముగుస్తాయని తెలిపారు. కాగా స్వామి వారికి ఇష్టమైన గరుడ వాహన సేవ పదవ తేదీ, 11వ తేదీన కళ్యాణోత్సవం, 12వ తేదీన రథోత్సవం, వంటి సేవలు జరుగుతాయని కావున ఈ బ్రహ్మోత్సవాలు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈవో

విశాలాంధ్ర - అగళి : మండల పరిధిలోని నరసంభూది ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఎంఈవో చంద్రశేఖర్ నాయుడు తనిఖీ చేశారు.ప్రతి గంటకు మంచి నీళ్ళు తీసుకోవాలని వాటర్ బెల్ ఖచ్చితంగా అమలు చేయాలని ఎంఇఓ ప్రధానోపాధ్యాయులకు సూచించారు. పిల్లల చేత నీటి ని తాగించారు. వేసవి కాలం కావడంతో శరీరంలో నీటి శాతం తగ్గిపోయి డీ హైడ్రేషన్ కు గురి అవుతారన్నారు. ప్రతి గంటకు ఒకసారి వాటర్ బెల్ మోగించాలన్నారు.

ఉచిత కోచింగ్ సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - కదిరి : ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఉచిత కోచింగ్ ను సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఎం.నారాయణ తెలిపారు. శుక్రవారం ఆయన కళాశాలలో మాట్లాడుతూ ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోవాల్సిన వారు ఈ నెల ఏప్రిల్ 15లోపు ఎస్సీ ఎస్టీ కులాలకు చెందిన వారు ఫీజు రూ.100, ఓసి బిసి వారు రూ.400 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల ఆధ్వర్యంలో ఏప్రిల్ 28వరకు ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ఉచితంగా కోచింగ్ ఇవ్వడంతో పాటు మెటీరియల్ ఉచితంగా అందిస్తున్నామని ఉత్సాహవంతులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవల న్నారు. అనంతరం 50మంది విద్యార్థులకు మోడల్ పేపర్స్,మెటీరియల్ పంపిణీ చేశారు.

మహిళాలు ఉచిత కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - అగళి : మహిళలకు జీవనోపాదిని మెరుగుపరిచడానికి ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ ఉమేష్ పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఆర్డిటి ఆడిటోరియం కార్యాలయం శుక్రవారం టైలరింగ్ శిక్షణ కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. జడ్పిటిసి ఉమేష్, జిల్లా వాల్మీకి సంఘం మాజీ ఉపాధ్యక్షులు రమేష్ మాజీ సింగల్ విండో అధ్యక్షుడు ఇరిగేపల్లి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉమేష్ మాట్లాడుతూ మాజీఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు ఆదేశాల మేరకు మండలంలో నిరుద్యోగ యువతులకు ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో శిక్షణ నిర్వహించి ఉచితంగా కుట్టు మిషన్లను పంపిణీ చేయాలని భావించి 90రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయించారని తెలిపారు. ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్నట్లు ఉమేష్ తెలిపారు. కావున మహిళలు సక్రమంగా శిక్షణ కార్యక్రమానికి హాజరై ఉచితంగా కుట్టుమిషన్లను పొంది జీవన ప్రమాణాలను పెంచుకోవాలని సూచించారు.జెడ్పీటీసి ఉమేష్,మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా వాల్మీకి సంఘం మాజీ ఉపాధ్యక్షులు కోడిపల్లి రమేష్, కమ్మరి శివన్న, రాజు, పాల్గొన్నారు.

ఎం.ఆర్.జి.ఎస్ జూనియర్ ఇంజనీర్‌గా జగదీష్

విశాలాంధ్ర, గుడిబండ : మండలంలోని మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ చెక్ మెజర్మెంట్ లక్ష్మి నాయక్ ఇటీవల బదిలీపై వెళ్లారు. ఈ క్రమంలో బదిలీలో భాగంగా అమరాపురం మండలంలో జూనియర్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న జగదీష్ గుడిబండ కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు అందుబాటులో ఉంటూ కూలీల ఆర్థిక స్వావలంబనకు కృషి చేస్తానని తెలిపారు.

యాడికి మండలంలో 30.0 మి.మీ వర్షపాతం నమోదు

విశాలాంధ్ర-యాడికి : మండలంలో 30.0 మి.మీ వర్షపాతం నమోదైనట్లు మండల తహశీల్దార్ ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతాపరెడ్డి మాట్లాడుతూ.. వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గురువారం సాయంత్రం ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై గాలులతో కూడిన మోస్తరు వర్షం కురిసిందన్నారు. అకాల వర్షంతో పంటలు ఏమైనా దెబ్బతింటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

లక్ష్మీనారాయణ రాతి దేవస్థానంలో శ్రీరామనవమి వేడుకలు

విశాలాంధ్ర - గుంతకల్ : కసాపురం లక్ష్మీ నారాయణ స్వామి రాతి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిత్య అన్న ప్రసాద వితరణ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త పరశురాముడు అర్చకులు చెన్నకేశవ రాకేశ్ స్వామి మాట్లాడుతూ అందరూ ఆహ్వానితులే ఆదివారం ఉదయం నుండి శ్రీరామనవమి పండుగ పురస్కరించుకొని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం మహా వైభవంగా కనులు పండుగగా శ్రీ రాములవారిని పెళ్ళికొడుకు చేసే కార్యక్రమం సీతమ్మ వారి పెళ్లికూతురుగా ఎదుర్కోలు కార్యక్రమం పెళ్లిళ్ల సంప్రదాయాల్లో భాగంగా మహిళలచే పసుపు కొమ్మలను దంచుట కోలన్నలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ఆనందోత్సవాలతో సీతారాముల కళ్యాణ తలంబ్రాలు కార్యక్రమం స్వామి అమ్మవారి పల్లకి సేవ భద్రాది రాముని కళ్యాణ మహోత్సవమును తలపించేలా జరుగును. కావున భక్తులు మహిళలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి ఆశీస్సులు పొందాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ధర్మకర్త తలారి శకుంతలమ్మ ,పరుశురాముడు దంపతులు ఆలయ ట్రస్ట్ కమిటీ సభ్యులు శివరత్న, మురళి ,నారాయణ, శశికళ ,మల్లికార్జున స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంఈఓ

విశాలాంధ్ర - గుంతకల్ : ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ను శుక్రవారం గుత్తి మండల విద్యాధికారి రవి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎంఈఓ రవి నాయక్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన పాఠశాలల పునర్వ్యవస్థీకరణలో భాగంగా గుంతకల్లు నియోజకవర్గం లో ఉన్నటువంటి మండల విద్యాశాఖ అధికారులు స్థానిక నియోజకవర్గ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ను కలిసి పాఠశాల పునర్వ్యవస్థీకరణలో జరిగినటువంటి కార్యక్రమాలపై చర్చించారు. పాఠశాలల పునర్వ్యవస్థీకరణలో వచ్చినటువంటి ఫిర్యాదుల పైన కూడా కూలంకషంగా ఎమ్మెల్యేతో చర్చించారు. బేతాపల్లి ఉన్నత పాఠశాల సంబంధించి నూతన తరగతి గదులను నిర్మింప చేయడానికి తగిన ప్రతిపాదనలు తయారు చేసే ఇవ్వవలసిందిగా కూడా కోరారు. ఎమ్మెల్యేను కలిసి చర్చించారు. ఈ వేసవి సెలవులలో జరిగేటువంటి ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీలు, విద్యార్థుల యొక్క ప్రవేశం గురించి కూడా చర్చించారు.

కీర్తన గోల్డ్ లోన్ ఫైనాన్స్ బ్రాంచ్ ప్రారంభం

విశాలాంధ్ర - ముదిగుబ్బ : మండల కేంద్రంలోని కదిరి రోడ్డు బెంగళూరు బేకరీ పక్కన కీర్తన గోల్డ్ లోన్ ఫైనాన్స్ బ్రాంచ్ ని, బ్రాంచ్ సిబ్బంది తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ చేతుల మీదుగా ప్రారంభించి రి బ్బను కటింగ్ చేయించారు. ఈ సందర్భంగా తుమ్మల మనోహర్ మాట్లాడుతూ ముదిగుబ్బ మండల ప్రజలకు మంచి సేవలు అందించాలని బ్రాంచ్ మేనేజర్ కు సిబ్బందితో పేర్కొన్నారు.

ఓఎంఆర్ షీట్లు పంపిణీ చేసిన ఎంఈవో

విశాలాంధ్ర - అగళి : ఈనెల 7 నుంచి 6, 7,8,9 వ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలు అలాగే 1, 2,3,4, 5 తరగతి విద్యార్థులకు ఈనెల 9 వ తేది నుండి వార్షిక పరీక్షలు ప్రారంభ మవుతున్నా నేపథ్యంలో ఇందు కు సంబంధించి న ఓ ఎం ఆర్ షీట్స్ ఎం ఆర్ సి కార్యాలయానికి రావడం తో ఎం ఇ ఓ చంద్రశేఖర్ నాయుడు మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులను పిలిపించి ఓ ఎం ఆర్ షీట్లు ను అందించారు. ప్రశ్నపత్రాలను పరీక్ష సమయానికి గంట ముందు మాత్రమే ప్రధానోపాధ్యాయులు వచ్చి సీల్డ్ కవర్లు తీసుకెళ్లాలన్నారు. ఈ నెల 23-4-25 నాటికి పరీక్షలు పూర్తి అవుతాయాని అనంతరం పరీక్ష పేపర్లను దిద్ది మార్కులను ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. 24 నుండి వేసవి సెలవులు ప్రారంభమవుతాయని తెలిపారు.

విజ్ఞానాన్ని పెంపొందించడం కోసమే కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు

విశాలాంధ్ర - గోరంట్ల : విద్యార్థులు విద్యతో పాటు కంప్యూటర్లపై మరింత అవగాహన పెంచుకొని విజ్ఞానాన్ని పెంచుకోవడానికి జిల్లాలో ఆరు గురుకుల పాఠశాలల్లో గురుకులంతో పాటు ఐడిబిఐ బ్యాంక్ శాఖ వారి సహకారంతో కంప్యూటర్ ల్యాబ్‌లు ప్రారంభించడం జరుగుతుందని జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ మోహన్ రామ్ ఐడిబిఐ ధర్మవరం శాఖ మేనేజర్ జయప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా గోరంట్ల పట్టణంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో ఐడిబిఐ బ్యాంక్ మరియు గురుకులం సహకారంతో కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ల్యాబ్‌ను ప్రారంభించడం ద్వారా, కంప్యూటర్ ల నుండి శిక్షణ పొంది, గిరిజన విద్యార్థులకు మరింత జ్ఞానం పొందడానికి అవకాశం ఉంటుందని విద్యార్థులు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

స్టార్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభం

విశాలాంధ్ర - గుంతకల్లు : పట్టణంలోని పాత బస్టాండ్ మెయిన్ రోడ్‌లో టిడిపి నాయకులు పెంచలపాడు వెంకటేష్ నూతన స్టార్ ఫ్యామిలీ రెస్టారెంట్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ రెస్టారెంట్‌ను గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి, గుమ్మనూరు సీనప్ప చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం రెస్టారెంట్లోని దేవుడి చిత్రపటాల పూజా అనంతరం జ్యోతులను వెలిగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ నూతన స్టార్ ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ప్రజలు ఆశీర్వదించి దినదినంగా అభివృద్ధి చెంది అంచలంచలుగా ఎదగాలని అన్నారు. ఈ నూతన స్టార్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో టిడిపి వాల్మీకి సాధికార జిల్లా అధ్యక్షులు దాసరి ప్రతాప్ నాయుడు ,మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బిఎస్ కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, టిడిపి కౌన్సిలర్ ఉడుదాల ప్రభాకర్,ఆలర్తి వీరేష్ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.